


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 19 జనవరి 2026 పేజీలు 8


తిరుమలగిరి దేవస్థానం చైర్మన్

# అసాంఘిక శక్తి నా..?



**నేనే చైర్మన్ అంటూ శ్రీరామ్ బ్రదర్స్ చుట్టూ ప్రదర్శనలు ప్రచారాలు**

**ఆయన్ను చైర్మన్ చేస్తే శ్రీరాం బ్రదర్స్‌కు విమర్శల పాలే..**

**వెకిలి శ్రేష్టలతో విలక్షణాలతో ఫ్లెక్సీలు కడితే చైర్మన్ అవుతారా...?**

**జగ్గయ్యపేట జనవరి 18 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎమ్మెల్యే సిఫార్సుతో నియమించబడే చైర్మన్ పదవులు మూడు కలవు. వాటిలో వ్యవసాయం మార్కెట్ యార్డ్ కమిటీ ఎస్సీ మహిళకు రిజర్వుడు కావడంతో దళిత మహిళకు చెందిన మల్లెల సీతమ్మకు కేటాయించిన విషయం అందరికీ విదితమే. అలాగే పెనుగంచిప్రోలు గ్రామంలో ఏం చేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్గా ఆనవాయితీ ప్రకారం అమ్మవారు కమ్మవారే కావడంతో దాదాపుగా కమ్మవారినే నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో మూడవ చైర్మన్ పదవి అయిన తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న కలివిగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్గా బీసీలకు కేటాయించి ఎస్సి, ఓసి , బీసీలకు కేటాయించి అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసే విధంగా ఎమ్మెల్యే శ్రీరాం బ్రదర్స్ పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఎంతో ఆధ్యాత్మికంగా ఉంటూ సామాజిక బాధ్యత కలిగి సమాజ సేవ చేయాలనే వారికి అలాగే దేవుడు పట్ల భయం భక్తి నమ్మకం కలిగిన వ్యక్తికి చైర్మన్ పదవి కట్ట పెట్టాలని పలువురు స్వామివారి  భక్తులు కోరుతున్నారు. బీసీలలో బలమైన సామాజిక వర్గమైన యాదవులకు చైర్మన్ పదవి ఇచ్చే ఆలోచనలు ఉన్నట్లు సమాచారం. ఈ తరుణంలో తిరుమలగిరి గ్రామానికి చెందిన వెంకటేష్ యాదవ్ చైర్మన్ పదవి తనకే వస్తున్నట్లుగా ఆశించి ముందుగానే ప్రచారం చేసుకున్నట్లుగా తెలుస్తుంది. వెంకటేష్ ఇప్పటికే ఆ గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెడుతూ నిత్యం వర్గాల మధ్య గొడవలు చేస్తూ ఉంటాడని అలాగే అధికారాన్ని అడ్డుపెట్టుకొని నాయకుల అండదండలతో మిగతా వారిపై పెత్తనం చెలాయించుతూ అనేక దందాలు దౌర్జన్యాలు చేస్తూ ఉంటాడని ఆరోపణలు బాగా ఉన్నాయి. 2

బడుగు బలహీన వర్గాల

# ఆరాధ్య దైవం ఎన్టీఆర్

■ తెలుగు ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ ■ వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు






వివరాలు
లోపలి పేజీల్లో...




తృటిలో తప్పిన

# పెను ప్రమాదం

ఆర్టీసీ బస్సు-లారీ ఢీ..

**డ్రైవర్‌తో సహా 16 మందికి గాయాలు**

హనుమాన్ జంక్షన్, జనవరి 18, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం కానుమోలు గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం ప్రయాణికులను భయాందోళనకు గురిచేసింది. దట్టమైన పొగమంచు కారణంగా రహదారి స్పష్టంగా కనిపించకపోవడంతో ఉయ్యూరు నుంచి ద్వారకాతిరుమల వెళ్తున్న మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ అసాంఘిక శక్తి నా..?

అంతేకాక ఇసుక, మైనింగ్, సంక్రాంతి సంబరాల్లో కోడిపందాలు బరులు నిర్వహించడం తదితర అక్రమ వ్యాపారాలు చేస్తూ అక్రమార్చనకు పాల్పడుతూ అసాంఘిక శక్తిగా మారినట్లుగా తెలుస్తోంది. అంతేకాక సమాజం పట్ల గౌరవం వివిధ శాఖల అధికారుల పట్ల విధేయత బాధ్యత లేకుండా దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడుతూ ఉంటాడు. అలాంటి సామాజిక బాధ్యత, సామాజిక స్పృహ, సామాజిక సేవ లేని వ్యక్తికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన చైర్మన్ పదవి కట్టబెట్టడం సమంజసం కాదు అని అదే సామాజిక వర్గానికి చెందిన కొందరు సీనియర్ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు. వెంకటేష్ యువకుడు కావడంతో ఆధ్యాత్మిక అనుభవం లేని వ్యక్తి అలాంటి అసాంఘిక శక్తికి చైర్మన్ పదవి కట్టబెడితే స్వామివారి ప్రతిష్టకు భంగం కలిగినట్లేనని పలువురు వాదన. ఇప్పటికే వెంకటేష్ అతని అనుచరులు స్వామివారి ఆలయం లో అనేక గొడవలు అధికారులపై దౌర్జన్యాలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీనితో ఆలయ అధికారులు కూడా భయాందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. అతను చైర్మన్ అయితే ఆలయంలో అనేక గొడవలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి అని పలువురు భక్తులు భయాందోళన చెందుతున్నారు. వెంకటేష్ కి చైర్మన్ పదవి చేపడితే సొంత వర్గం యాదవులే కాకుండా కమ్మవారు కూడా పార్టీ అధిష్టానం పట్ల వ్యతిరేకత చూపే ప్రమాదం కూడా ఉంది కనుక ఇప్పటికైనా శ్రీరాం బ్రదర్స్ పునరాలోచన చేయాలని వెంకన్న స్వామి భక్తులు కోరుతున్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం




ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు, ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు 16 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద సమయంలో బస్సు వేగం తక్కువగా ఉండటం, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ముప్పు తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8:15 గంటల సమయంలో బస్సు ముందు వెళ్తున్న ఒక ట్రాక్టర్‌ను తప్పించబోయే క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో మంచు ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఎదురుగా వస్తున్న లారీని డ్రైవర్ సరిగ్గా గమనించలేకపోయారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే హనుమాన్ జంక్షన్ ఎస్ఐ వి. సురేష్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారందరినీ వెంటనే చికిత్స నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్యం అందుతోందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శీతాకాలం దృష్ట్యా ఉదయం వేళల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని పోలీసులు సూచించారు.

## కోకా చలపతిరావు భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులర్పించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రముఖ వ్యాపారవేత్త అజాతశత్రువు కోకా చలపతిరావు స్వర్గస్థులైనారు.వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళు లర్పించిన జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండిరామకృష్ణ, జ నసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వివిధ పార్టీలకు చెందిన నాయ కులు, బంధుమిత్రులు, నగర ప్రముఖులు వాణిజ్య వ్యాపార ప్రతినిధులు అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, కోకా చలపతి రావు అంతిమయాత్రలో వేలాదిమంది పాల్గొని బైపాస్ రోడ్ లోని స్మశానవా టికలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

**పశువైద్యాధికారి దేవిన హరీష్**

**ఈనెల 31 వరకు కొనసాగించు, సద్వినియోగపరచుకోండి**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పశు పోషకులాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు మండల పశువైద్యాధికారి దేవిన హరీష్ పేర్కొన్నారు. డాక్టర్ హరీష్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వాటి అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు నుంచి 31 వరకు చేపట్టారు నీ. ఈ మేరకు 19 వ తేది వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు పశు వులకు ఉచిత వైద్య సేవలు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు జ్వరము, దీర్ఘ సమస్యలు, గాయాలు వంటి వాటికి చికిత్స చేస్తారు. పరాన్న జీవుల నియంత్రణకు ఐ- వార్మింగ్, అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్, గర్భధారణ, పాల ఉత్పత్తి, పోషణపై వైద్యుల సలహాలు, పశు వుల సంరక్షణ పోషకాహారంపై అవగాహన కల్పించను నున్నట్లు ఆయన తెలిపారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాన్నారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు,, పశుబీమా వర్తిస్తుందనీ, వాటి అకాల మరణం వలన పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆ నష్టాన్ని భర్తీ చేయదానికి పశుబీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం కింద ప్రీమియం పై 85 శాతం ప్రభుత్వం, 15 శాతం రైతుల చెల్లిస్తే రాయితీ వర్తిస్తుందన్నారు. పశువు మరణించిన వెంటనే అవసరమైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత భీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి దేవిన హరీష్ మండల ప్రజలకు తెలియజేశారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఆత్మగౌరవం స్వర్గీయ ఎన్టీఆర్ అయ్యా తెలుగు భాష పరిరక్షకుడు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు అని ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం స్థానిక వంతెన సెంటరులో స్వర్గీయమండలి శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్, ఎంవీ కృష్ణారావు విగ్రహాలకు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ 1982లో తెలుగు జాతి పౌరుషాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చి తెలుగు భాషా ఔన్నత్యం చాటిచెప్పి తెలుగు భాషకు పునరుజ్జీవం కల్పించిన మహా పురుషుడు ఎంవీ కృష్ణారావు అని తెలిపారు. భాష నశిస్తే జాతి నశిస్తుందన్న వాస్తవాన్ని ప్రతి తెలుగు వారు గుర్తించి, తెలుగు భాషను గౌరవించి, తెలుగు జాతి ఖ్యాతిని నలు దిశల వ్యాప్తి చేసిన ఎన్టీఆర్, కృష్ణారావుల స్ఫూర్తితో తెలుగు భాష వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ



క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు లతోపాటు పలువురు కూటమి నేతలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని ఎన్టీఆర్కు ఘనంగా నివాళులు అర్పించారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామం లో స్వర్గీయ శ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆ ర్ విగ్రహం దగ్గర అంబాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గండికోట సీతయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల రాజేష్, సీనియర్ నాయకులు చిలువూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్,అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలకు, వృద్ధులకు, చీరలు, దుప్పట్లు, ఫలహారాలు పంచిపెట్టారు.






ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తోడేటి రుబెన్ మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన అభివృద్ధి, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఎన్టీఆర్ గృహ పథకాలు, చదువుకున్న పిల్లలకి, ఆర్థికంగా చేయూతనివ్వటమే కాకుండా,ఆయన గ్రామీణ ప్రాంతాలలో పరిపాలన సౌలభ్యం బాగుండటానికి మండల ప్రజా పరిషత్ ని స్థాపించారని ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ధన్యవాదాలు అర్పించారు. గ్రామ సర్పంచ్ సీతయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం: పేదలకు పక్కా గృహాలను అందించడానికి ఈ పథకం అనేకమంది పేదలకు గృహాలు మంజూరు చేయడం ద్వారా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. జనతా వస్త్రాలు: చేనేత కార్మికుల కష్టాలను తీర్చడం, పేదలకు సగం ధరకే వస్త్రాలను అందించడానికి ఈ పథకం ప్రవేశపెట్టారని ఆయన స్మృతులను స్మరించుకున్నారు. అలాగే గౌరవ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రజలకు మరింత దగ్గరగా అడుగులు వేస్తున్నారని, ప్రజలకి అందుబాటులో ఉంటామని తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని




ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలియజేశారు.గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల రాజేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ వైద్య సేవా పేదలకు ఉచిత వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని ఆయనను గుర్తు చేసుకున్నారు. ఆరోగ్య లక్ష్మి: పేద మహిళలకు ఆరోగ్య సేవలను అందించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడిందని తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు చిలువూరి ప్రభాకర్ మాట్లాడుతూ పంటల కొనుగోలు రైతులకు మద్దతు ధరలను అందించడానికి, రైతులకు అన్ని విధాలుగా చేయూతనివ్వటానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎన్టీఆర్ వర్ధంతిని స్మరించుకుంటూ చెప్పారు. అలాగే చదువుకున్న ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే దిశగా అనేక సంస్కరణ చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలుకూరి బాబు, గజగంటి రాజేష్, జమలయ్య, సిద్దల రాజా,కోట సురేష్, శ్యామ్, బాబి,యేసురత్నం,, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# 51వ జాతీయ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న సాయ్ జట్టు





**విజయవాడ మేజర్ న్యూస్ :** 51వ జాతీయ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ను సాయ్ జట్టు కైవసం చేసుకుంది. జాతీయ క్రీడా ప్రాధికార సంస్థ జట్టు, ఉత్తర ప్రదేశ్ జట్టు మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో సాయ్ జట్టు 42 పాయింట్లు సాధించగా ఉత్తర ప్రదేశ్ జట్టు 26 పాయింట్స్ సాధించగా సాయ్ జట్టు విజయం సాధించింది. తొలుత సెమీ ఫైనల్ మ్యాచ్లో సాయ్ జట్టు 49 పాయింట్స్ హర్యానా జట్టు 24 పాయింట్స్ సాధించగా సాయ్ జట్టు విజయం సాధించింది. మరో మ్యాచ్లో ఉత్తర ప్రదేశ్ జట్టు 37 పాయింట్లు సాధించగా గోవా జట్టు 35 పాయింట్లు సాధించింది. ఈ మ్యాచ్లో ఉత్తర ప్రదేశ్ విజయం సాధించగా సాయ్ జట్టు, ఉత్తరప్రదేశ్ మధ్య ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలో విజయం సాధించిన సాయ్ జట్టుకు బహుమతిని అందజేశారు. క్రీడలలో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం క్రీడ రంగాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు కే వి ప్రభావతి, ప్రధాన కార్యదర్శి ఎలమంచిలి శ్రీకాంత్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు ఉత్కంఠ భరితంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 450 మంది కబడ్డీ క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను చూపారని చెప్పారు. జాతీయస్థాయి క్రీడాకారులు, ప్రో కబడ్డీ లీగ్‌లో పాల్గొన్న క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్న ట్లు తెలిపారు. ఈ మ్యాచ్‌లలో ప్రతిభ చూపిన క్రీడాకారులను అంతర్జాతీయ మ్యాచులకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలియజేశారు. ఈ సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త నందమూరి విష్ణువర్ధన్ రావు, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ రావు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్




**కొండపల్లి మేజర్ న్యూస్ :** పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లిలో బీ కాలనీ వద్ద టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా స్వర్గీయ అన్న ఎన్టీఆర్ చాటి చెప్పారని అన్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంతో పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ పథకాల అమలుకు కూడా అన్న ఎన్టీఆర్ బీజం వేశారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలు చేశాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషి చేశారన్నారు. అటువంటి మహోన్నత నేత అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** తెలుగు సినిమా పరిశ్రమలో తిరుగులేని మహానాయకుడిగా, పేద ప్రజల ఆరాధ్య దైవం, సంక్షేమానికి సారధి తెలుగు వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ. శే నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) అని టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల బ్యాంకు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద, పంచాయతీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, గోటకం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయా ప్రదేశాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు చౌదరి బాబు, పిఏసిఎస్ ఛైర్మన్ బండి పరాత్పరరావు, డీసీ ఛైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ నేత కాకుమాని రంగారావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొర్రెపాటి సురేష్, వేమూరి శివరామకృష్ణ, పొట్లూరి యెహోను, పాటిబండ్ల నరేష్, సోలే శ్రీనివాస రావు, కొమ్ము సుందరరావు, దోనేపూడి కిషోర్, దోనేపూడి బుజ్జి, తుమ్మలచర్ల మురళీ కృష్ణ, జగ్గారపు నాగేశ్వరరావు, మురుగుడు నాగేశ్వరరావు, కుక్కల వెంకట కృష్ణ, కొణతం శ్రీనివాసరావు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామర్రు సెంటర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్ లోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ అంచలంచెలుగా స్వయంకృషితో ఎదిగి సినీ, రాజకీయ రంగాలలో తనకంటూ ప్రత్యేకముద్రను వేసుకున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఆయా ప్రజల మనసులలో చెరగని ముద్రను వేసుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ అనతి కాలంలోనే ప్రజాభిమానంతో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు పింఛన్ విధానాన్ని ప్రవేశ పెట్టడమే కాక కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని కూడా ప్రవేశపెట్టిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నేటికీ ఆయన ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో అమలులో ఉండటం ఆయన చేసిన ప్రజాసేవకు నిదర్శనమన్నారు. ఆనాటి అన్న ఎన్టీఆర్ ఆశయాలతోనే నేడు కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని అందిస్తూ తమ ప్రభుత్వం కొనసాగుతోందని, గడచిన 18 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాసు, కృష్ణాప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జున్ను శోభన్ బాబు, మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## ఎర్ర అబ్బాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ల

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు(ఎర్ర అబ్బాయి) ఇటీవల హఠాన్మరణం చెందగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ నాయకులు వరసా సుబ్రహ్మణ్యం, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని వేర్వేరు గ్రామాలలో పలువురిని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. కృష్ణాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు మోటూరు వెంకట సుబ్బయ్య పిన్ని మోటూరు నాగేశ్వరమ్మ ఇటీవల మరణించగా వారి గృహమునకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే పెనుమత్స గ్రామంలో దండమూడి శ్రీమంతులు ఇటీవల అనారోగ్య కారణంగా శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి గృహమునకు వెళ్ళి కుమార్ రాజా పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో కుమార్ రాజా తో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు మైనేని వెంకట నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 31వ వర్ధంతిలో పాల్గొన్న గోపు సత్యనారాయణ, కుంచె నాని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం చిట్టిపాలెం గ్రామంలో వున్న నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గ ప్రసాద్ నాని,మరియు క్లస్టర్ ఇంచార్జ్ తలారి శేఖర్, వారు మాట్లాడుతూ,నందమూరి తారక రామారావు అంటే ఒక పేరు కాదు,తెలుగు జాతి గుండె చప్పుడు.ఒక వ్యక్తి కాదు.కోట్ల మందికి స్వాభిమానం నేర్పిన ఒక విప్లవం,ఒక నాయకుడు కాదు. తెలుగువారి ఆత్మగౌరవాన్నికీ నిలువెత్తు పత్రిక.తెలుగుజాతి తల ఎత్తుకొని నిలబడేలా చేసిన ఆ మహనీయుడు.ఎన్టీఆర్ ఒక బ్రాండ్ కాదు. ఒక భావం ఒక చరిత్ర కాదు. తరతరాలకు ఒక స్ఫూర్తి. తెలుగువారు స్వాభిమానం విశ్వవేదికపై ప్రతిష్ఠించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం.ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మిన వ్యక్తి.పేదవాడికి కూడు. గుడ్డ. నీడ.అందరికీ ఉండాలని, ప్రజలకు మంచి చేసిన వ్యక్తి అని అన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి వేడుకల్లో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు రామా దేని వేణు,అరిసేపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అమ్మిరెడ్డి శివయ్య, నీటి సంఘం అధ్యక్షులు చండిక ఉపేంద్ర బాబు. పిసిసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ దిడ్డి రాజు.కోటప్రోలు సాయిరాం, చండిక పాండురంగారావు, మల్లంపల్లి మహేంద్ర. మేక కృష్ణ, కాగిత నాగరాజు, చండిక రాము,శ్రీకాకుళపు సముద్రాలు, చండిక నాగ ఆంజనేయులు, చండిక పవన్ కుమార్, విర్లంక సూరిబాబు, వీర రాఘవయ్య. ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయరంగంలో అలుపెరుగని యోధుడు ఎన్టీఆర్

## అంబాపురం గ్రామంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తొమ్మిది నెలలోనే అధికారంలో నిలబెట్టిన ధీరుడు,తెలుగువాడి ఆత్మగౌరవం దేశ నలుమూలల తెలియపరచిన నాయకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, "కీశే" నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, అంబాపురం గ్రామంలో గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చల్లగాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 30 వర్ధంతి వేడుకలు, పార్టీ శ్రేయోభిలాషులు కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి, బాణాసంచెలు పేల్చి, జోహార్ ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్,జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్,అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు గొడ్డళ్ళ చిన్న రామారావు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆర్యాధ్య దైవం మన ఎన్టీఆర్, ఆయన వర్ధంతి వేడుకలు వాడవాడలా జరుపుకుంటున్నారు. ఇప్పటి తరం వారికి కూడా ఎన్టీఆర్ తీసుకువచ్చిన విధానాలు, పథకాలు,సంస్కరణలు తెలుసు. ఎన్టీఆర్ క్రమశిక్షణ కలిగిన జీవితం నేటి తరానికి ఆదర్శం. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రతి ఇంటిలో పెద్దన్నగా అభివర్ణిస్తారు. రానున్న రోజుల్లో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గ ఖ్యాతిని పెంచుతారని తెలియజేశారు. గన్నవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు చల్లగాలి సునీల్ కుమార్ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు మా అంబాపురం గ్రామంలో జరుపుకోవటం మహాత్భాగ్యమని వర్ణించారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో ఇప్పటికీ మరచిపోలేనివని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఎంతగానో పోరాడిన మహనీయుడని కొనియాడారు. కిలో బియ్యం 2 రూ.లకు తెచ్చిన మహనీయుడని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గన్నవరం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మా ప్రభుత్వం విప్ గన్నవరం నియోజవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రామంలో అందరికీ ప్రభుత్వం నుంచి వచ్చే సూపర్ సిక్స్ పథకాలు అందేలాగా చూస్తామని,పార్టీని మరింత బలోపేతం చేయడానికి సర్వదా కృషి చేస్తామని, స్వర్గీయ శ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగమవుతావని తెలియజేస్తూ జోహార్ ఎన్టీఆర్, జై ఎన్టీఆర్,జై జై ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,చల్లగాలి శ్యాం బెనగల్, అయిల వెంకటరత్నం, చల్లగాలి చిట్టిబాబు, సుధీర్, కుంచాల బాబురావు, అంకమయ్య, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేలేరు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ : వేములపల్లి



**హనుమాన్ జంక్షన్, జనవరి 18, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఆదివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం, రాజకీయ ప్రస్థానం, సంక్షేమ పాలనను గుర్తు చేశారు. ఎన్టీఆర్ 28-05-1922 సంవత్సరంలో కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించారని తెలిపారు. 1947లో బీఏ పూర్తి చేసి సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం పొందారని, అయితే అవినీతి రహితంగా పనిచేయాలనే సంకల్పంతో వచ్చిన ప్రలోభాలకు లొంగకుండా ఉద్యోగానికి రాజీనామా చేసి 1949లో 'మన దేశం' సినిమాతో సినీ రంగంలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. అనంతరం 300కు పైగా చిత్రాల్లో నటించి ప్రపంచ స్థాయిలో గొప్ప నటుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. 28-03-1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని సాధించి 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. 1984, 1985లో మరో రెండు సార్లు ముఖ్యమంత్రిగా కొనసాగిన ఎన్టీఆర్, 1988లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్+తర పార్టీలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి చైర్మన్‌గా పనిచేశారని గుర్తు చేశారు. 1994లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారని చెప్పారు. ఎన్టీఆర్ పాలనలో పిర్కాలు, తాలూకాల వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టారని, మునసబుకరణం వ్యవస్థను తొలగించి ప్రజలకు చేరువగా పరిపాలన అందించారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన ఎన్టీఆర్ యాక్ట్, కిలో బియ్యం రెండు రూపాయలకే అందించడం, రైతులకు రూ.50లకే విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా బోర్లు వేసుకునే అవకాశం కల్పించడం, నాగార్జునసాగర్ ఎడమ కాలువను ఈ ప్రాంతానికి తీసుకురావడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు 18-01-1996 న ఆయన పరమపదించారని తెలిపారు. ముందుగా వేలేరు గ్రామ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామస్వామి, సొసైటీ అధ్యక్షుడు అవిర్నేని భవాని శంకర్, యువత అధ్యక్షుడు పోలగాని వెంకటేశ్వరరావు, అబ్దుల్ కలాం తదితరు లు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో పాతూరి కొండలరావు, దోనవల్లి బాపారావు, ఆర్.సతీశ్, విశ్వేశ్వరరావు, బాణావతుల స్వామి, పోలగాని విజయ్, గోళ్ల శివ నాగమల్లేశ్వరరావు, తెలుగు యువత, తెలుగు రైతు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాది : ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని పెనుమత్స గ్రామంలో మండల పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ కార్యకర్తలు లేకుండా పార్టీ లేదని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పూర్తి బలమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేష్ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా భీమా పథకాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలకు ఎటువంటి ఆపద సంభవించినా పార్టీ ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. కార్యకర్తలకు ఎటువంటి అవసరం ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఎల్లప్పుడు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. నాయకులు కూడా కార్యకర్తల బలం మీదే ఉన్నారనే విషయాన్ని మరవకుండా వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా అధికార ప్రతినిధి మైనేని ఇందిరలతోపాటు మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. తొలుత గ్రామంలోని దేవస్థానంలో కుమార్ రాజా ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆయనకి వేద ఆశీర్వచనం అందించారు.



## కుంటముక్కల గ్రామంలో..

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** యుగపురుషుడు సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా కుంటముక్కల గ్రామంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని అన్న విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన మహా నాయకుడు ఎన్టీ రామారావు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వృద్ధులకు పెన్షన్, పేదలకు పక్కా గృహాలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంక రామకృష్ణ వరప్రసాద్, లంక నాగేశ్వరరావు, సందీపాము జయలక్ష్మి, సుఖవాసి శ్రీహరి, ఎడవల్లి వెంకటేశ్వరరావు, మనం నాగేశ్వరావు, గోళ్ల శ్రీనివాసరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో...

### పేదలకు పండ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**విజయవాడ మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్‌లో గల తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు, సభ్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

## విక్కుర్తి కార్యాలయంలో...



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందుతూ రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు నేటికీ పేద ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు. ఆదివారం స్థానిక విక్కుర్తి కార్యాలయంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విక్కుర్తి రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, కూటమి నేతలు గోగినేని సోమశేఖరరావు, పోతన ఆంజనేయులు కనకమేడల రామబ్రహ్మం, కర్ర సుబ్బారావు, భూపతి నాంచారయ్య పున్నయ్య చౌదరి, భూపతి సాంబశివరావు లతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫ్రైడ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నందమూరి తారక రామారావు





**తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్**

**ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో బొర్రా గాంధీ, బొప్పన భవకుమార్, గన్నె ప్రసాద్ వెల్లడి**

**ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం**

**ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ నాయకులు**

**విజయవాడ మేజర్ న్యూస్ :** పేదవాళ్లకి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో తెలుగు దేశంపార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించాడు. ఎన్టీఆర్ రాష్ట్రానికే కాదు దేశానికే సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడని, ఫ్రైడ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంటూ విజయవాడ కనకదుర్గ ఆలయం చైర్మన్ బొర్రా గాంధీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్దంతి సందర్భంగా ఆదివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ రంగంలో అలుపెరగని పోరాట యోధుడు గా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ నేటి తరం నాయకులు, యువతీయువకులకు ఆయన జీవితం ఆదర్శమన్నారు. సినిమా, రాజకీయ రంగాల్లో నందమూరి తారక రామారావు రికార్డులను సృష్టించారన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే టీడీపీని అధికారంలోకి తెచ్చిన నందమూరి తారక రామారావు దేశంలోనే ప్రప్రదమంగా ప్రజలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించి పేదవాడి ఆకలి తీర్చిన ప్రజా నాయకుడన్నారు. రాజకీయ నాయకులంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పటం మాత్రమే కాదు..నిరూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అందుకే ప్రజలు ఎన్టీఆర్ ను వారి గుండెల్లో నింపుకున్నారన్నారు. పేదవారికి పక్కా ఇళ్లు నిర్మించిన నాయకుడు ఎన్టీఆర్...అంతే కాదు మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, ఆస్తి హక్కు కల్పించాడని తెలిపారు. మహిళలు చదువుకోవాలని మహిళ విశ్వవిద్యాలయాలు స్థాపించారని చెప్పారు. పేదరికం లేని సమాజం చూడాలనేది ఎన్టీఆర్ కల అని..ఆ కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విజయవాడ కనకదుర్గ ఆలయ చైర్మన్ బొర్రా గాంధీ మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని ప్రజాస్వామ్య వ్యవస్థకు అసలైన నిర్వచనం చెప్పాడన్నారు. తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అంటూ బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించిన రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంతో పేదలకు సంక్షేమ పథకాల అమలుకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ పథకాల అమలుకు కూడా ఎన్టీఆర్ బీజం వేశారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలు చేశాయన్నారు. అటువంటి మహోన్నత నేత స్థాపించిన తెలుగుదేశంపార్టీలో పనిచేయటం తన అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల కోసం ప్రవేశ పెట్టిన రూ. 2లకు కిలో బియ్యం పథకం దేశం మొత్తాన్ని ప్రభావితం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశం మొత్తం ఈ పథకం అమలు చేస్తోందన్నారు. పేదలకు ఫించను ఇచ్చే పథకాన్ని కూడా ఎన్టీఆర్ ప్రారంభించారని చెప్పారు. ఈ రోజు పేదలు నెలకు రూ.4 వేలు ఫించను తీసుకుంటున్నారంటే ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించబట్టేనని అన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. అలాంటి మహానుభావుడు స్థాపించిన పార్టీలో తాను ఉండటం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.. ఇక సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్టీఆర్ చూపించిన అడుగుజాడల్లోనే నడుస్తూ టీడీపీ ను మరింత గా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టెటి హనుమంతరావు, చలసాని రమణ, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ వుడా చైర్మన్ తూమాటి ప్రేమనాథ్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో ఆర్డినేటర్ నరసింహాచౌదరి, 11వ డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ నాదెండ్ల రాజేష్, 7వ డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ పటమట సతీష్, 7వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శివ లక్ష్మీ, ఖాదీ బోర్డ్ డైరెక్టర్ దయ్యాల శిరీష గాంధీ, విజయవాడ అర్బన్ మాజీ ప్రచార కార్యదర్శి కిలారి చంద్రశేఖర్, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఇర్ఫాన్, టీడీపీ నాయకులు యెర్నేని వేద వ్యాస్, సూరపనేని సురేష్, మాదిగాని గురునాథం, ఆంజనేయ కోడూరు ఆంజనేయ వాసు, గుమ్మడి కృష్ణ రావు, జాస్తి సురేష్, పామర్తి కిషోర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు ఆత్మ గౌరవానికి ప్రతిక ఎన్టీఆర్



**వత్సవాయి జనవరి 18 మేజర్ న్యూస్:** తెలుగు నెల ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు వినపడుతుంది అని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతిక నందమూరి తారక రామారావు అని వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని వత్సవాయి మండలం దబ్బాకు పల్లి గ్రామంలో గ్రామ పిఏసిఎస్ అధ్యక్షులు పెంట్యాల శ్రీనివాసరావు, వత్సవాయి మండల ఉపాధ్యక్షులు దారెల్లి. చిరంజీవి, తెలుగుదేశం సీనియర్ నాయకులు వెచ్చ శ్యామ్ తో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసిన అనంతరం వడ్లమూడి. రాంబాబు మాట్లాడుతూ దేశంలో తెలుగు ప్రజలకు ప్రాధాన్యం లేని రోజుల్లో తెలుగువాడి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా నిలిపిన మహనీయుడు నందమూరి తారక రామారావు అన్నారు. కిలో రూపాయి బియ్యం ప్రవేశపెట్టి దేశం మొత్తం తెలుగు ప్రజల వైపు చూసేలా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కింది అన్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు పెంట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులలో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని, తెలుగు నేలపై తెలుగు భాష పై ఆయన చూపిన మమకారం వెలకట్టలేనిది అన్నారు. అనంతరం భారీ స్థాయి లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు. వడ్లమూడి. రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కట్ట నవీన్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాపింపజేసిన ఎన్టీఆర్

**టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కి. శే. నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ఆదివారం టీడీపీ నేతలు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ సెంటర్లో నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా విస్తరింప చేసిన యుగపురుషుడు అన్న నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. సీనియర్ టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తులూరి గోపీచంద్, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని, మాదాసు విజయ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిని, తెలుగు రావు పాలెం మాజీ సర్పంచ్ పైడిపాముల నెహ్రూ, పిఏసిఎస్ డైరెక్టర్ గోపు రాఘవరాజు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తోడేటి సుధీర్, కొడాలి సాంబశివరావు, జీళ్ళ శ్రీనివాస్, దుర్గ నాని, పోలిమెట్ల సురేష్, రాచూరి రాజశేఖర్, మేక పాములు, గాదె రాంబాబు, అట్లూరి అప్పారావు, కొడాలి హరీష్, పావులూరి పసి, నాగేశ్వరరావు, అంజీయ్య, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం ఎన్టీఆర్



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారక రామారావు ఆశయాల మేరకు అనునిత్యం నడచుకుంటామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బస్ స్టాండ్ వద్ద, జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాలకి ఘనంగా నివాళి అర్పించారు. పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు జాతి కోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. వారి ఆశయాల సాధన కోసం అణు నిత్యం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తి హక్కు ఎన్టీఆర్ ఘనత అన్నారు. సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్. సినీ వినీలాకాశంలో ధృవతారాగా ఎదిగారు. ఎన్నో కళాత్మక చిత్రాలతో చరిత్ర సృష్టించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్తాపించి.. అనతి కాలంలోనే ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చారు. ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజలకు మేలు చేయడం కోసమే నిత్యం తపించారు. అటువంటి నాయకుని అడుగు జాడల్లో జడవడం, వారి ఆశయ సాధన కోసం పని చేయడాన్ని మించిన నివాళి ఏదీ ఉండబోదని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, గొర్రెపాటి గోపీచంద్, టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి,మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు, పీ వీ ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలకు నూతన భాష్యం చెప్పిన అన్న ఎన్టీఆర్

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి తెచ్చి రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పిన గొప్ప దార్శనికుడు అన్న ఎన్టీఆర్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్



**కోడూరు మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఆత్మగౌరవం నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు బడే గాంధీ, బడే వీరబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులునందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కోడూరు ప్రధాన సెంటర్‌లో కోడూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు బడే గాంధీ బడే వీరబాబు, ముఖ్య అతిథిగా విచ్చేసిన అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యసం చిట్టిబాబు, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## అవనిగడ్డలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలను అవనిగడ్డలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వంతెన సెంటర్లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ చితపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగం ద్వారా తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు శివారు చాట్లవానిపురంలో ఆదివారం ఆరోగ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు100 మందికి కంటి పరీక్షలు నిర్వ హించారు. కృష్ణాజిల్లా అంధత్వ నివారణ అధికారి, ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా.భానుమూర్తి, టీడీపీ నాయకులు చాట్ల రమేష్, ఎస్పై వి.రాజేంద్రప్రసాద్, రూబెన్స్, క్యాంప్ నిర్వాహకులు న్యాయవాది కుంపటి ప్రసాద్ పాల్గొని రోగులకు సేవలు అందించారు. 20 మందికి శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించి మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

# గన్నవరంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని సామాన్యులకు చేరువ చేసిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. గన్నవరం మండలం వెంకట నరసింహ పురంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి వెంకట బాలవర్ధన్ రావు తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం నియోజక వర్గంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి, పేదవాడికి వరి అన్నం పెట్టిన దైవం ఎన్టీఆర్ అని కొనియాడారు. అలాగే, 1985లో ఆడబిడ్డలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన చట్టాన్ని తెచ్చింది ఎన్టీఆర్ అనే అన్నారు. చట్టాన్ని ధిక్కరిస్తూ జగన్మోహన్ రెడ్డి తన సొంత చెల్లికి ఆస్తి ఇవ్వకపోవడం సిగ్గుచేటని, వెంటనే ఆమెకు తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, దాని ఆవిష్కరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేదా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానిస్తామని వెల్లడించారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి బాలవర్ధన్ రావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడని, సామాన్యులకు సైతం రాజకీయ అధికారాన్ని అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. పార్టీ స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎదిరించిన ధీశాలి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన చేతుల మీదుగా బి-ఫారమ్ అందుకుని ఎమ్మెల్యేలుగా ఎన్నికవ్వడం గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు యన్.బి. యం మురళీకృష్ణ, గన్నవరం ఏ.యం.సి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కేసరపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కోసూరి వెంకటేష్, టీడీపీ నాయకులు దయాల రాజేశ్వర రావు, గొడ్డళ్ల చిన్న రామారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, జాస్తి శ్రీధర్, మొవ్వ వెంకటేశ్వరరావు, బోడపాటి రవికుమార్, పుట్టా సురేష్, మేడేపల్లి రమ, కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, గుజ్జర్లపూడి బాబురావు, షేక్ రఫీ, పాలడుగు మల్లిఖార్జునరావు, జొన్నలగడ్డ సుధాకర్, తిరువీధి నరేష్, అన్నే హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, పడమట రంగారావు, నిమ్మకూరి మధు, జాస్తి మురళి, కాసర్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, కేసరపల్లి గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, గండికోట సీతయ్య, కొమ్మారెడ్డి రాజేష్, చిన్నాల లక్ష్మీ నారాయణ, కలపాల కుమార్, కుందేటి చంద్రశేఖర్, మల్లారెడ్డి కిషోర్,దేవినేని సులోచన, ఉయ్యాల మరియమ్మ, జాస్తి రేణుక, అన్నే జ్యోతి లక్ష్మీ, శివపార్వతి, దాసరి శ్వేత, చేబత్తిన సుజాత, పాలడుగు జ్యోతి, కొణతం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో..



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన జి. కొండూరు గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో యుగపురుషుడు సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా జి కొండూరు గ్రామంలో నాయ కులు కార్యకర్తలు పాల్గొని అన్న విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూపార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన మహా నాయకుడు ఎన్టీ రామారావు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వృద్ధులకు పెన్షన్, పేదలకుపక్కా గృహాలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు జిల్లా కార్యదర్శి పజ్జూరు వెంకయ్య నెల్లూరు లీల శ్రీనివాస్ లంక రామకృష్ణ వరప్రసాద్, మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పజ్జూరు శ్రీనివాసరావు యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసరావు బీసీ సెల్ నాయకులు పటా పంతులు నరసింహారావు మాజీ సర్పంచ్ చందా నాగయ్య గ్రామ పార్టీ కార్యదర్శి బడుగు రమేష్ బూర్సు శివ, రంగవల్లి షేక్ మేరవలి మండాది కోటేశ్వరరావు బేతపూడి ఏసు నాగరత్నం కందుల విశ్వ కుమార్ కేసరి వెంకటేశ్వర్ రెడ్డి బద్రి వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు జగదీష్ కూటమి నాయకులు కొల్లి నాగేశ్వరరావు, బత్తిన శ్రీనివాసరావు రామారావు సుబ్బయ్య, బేతపూడి చిన్న నరసయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు ఎన్టీఆర్ : కనపర్తి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సినీ రంగంలోనే కాదు రాజకీయ రంగంలోనూ యుగపురుషుడిగా వెలుగొందిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయులని అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఆటో స్టాండ్ వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కనపర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేద ప్రజల కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు వెన్ను దన్నుగా నిలిచారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఏర్పాటుచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు పర్చూరు దుర్గాప్రసాద్, బండి రాఘవ, మండలి రామ్మోహనరావు విశ్వనాథపల్లి పాప బండి కనకదుర్గ వెంకటేశ్వరమ్మ కొల్లూరి వాసులతో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు ఎన్టీఆర్

**పెడన, మేజర్ న్యూస్ :** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడే వీరుడు సినీ రంగ ధీరుడు కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఎన్టీఆర్ పార్క్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తమ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాగితా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్బంగా ఈరోజు పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించి అనంతరం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించిన జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ యుగపురుషుడని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడే ఒక ధీరుడని కొనియాడారు. సినీరంగంలో ఆయన రాముడు, కృష్ణుడు లాంటి ఎన్నో పాత్రలలో నటించి తెలుగు సినిమాకు ఆయన ఒక అయికాన్ గా నిలిచారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ప్రాంతీయ పార్టీ పెట్టి 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన మహానయకుడు అన్న ఎన్టీ రామారావు, సమాజమే



దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చెప్పి ఆనాడు ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను చూసి నేడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి భాటలోనే నడుస్తున్నారు అని ఆ మహానుభావుడు స్ఫూర్తి ప్రజలందరిలో ఇంకా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎక్కల శ్యామలరావు పట్టణ టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వేలాది భక్తులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేం చేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఆదివారం ఆగుట వలన అధిక సంఖ్యలో షుమారు 10,000 మందికి పైగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొనినారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ఉచిత ప్రసాద వితరణ జరిగింది. దేవస్థానం పరిసరాలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు. శ్రీ అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాలపొం గళ్లు సమర్పించారు. దేవస్థానం పరిసరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ. సత్యనారాయణ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినారు. అని దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.



## వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ పార్కు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్కు నివాళులు అర్పించారు. మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డీసీ చైర్మన్  పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, నేతలు కనకమేడల వాసు, తొట్టెంపూడి మల్లి, సుబ్బు తదితరులు నివాళులర్పించారు. పురిటిగడ్డలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, దేవభక్తుని గోపాలకృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శుక్లమల వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 45 మందికి పరీక్షలు నిర్వహించి 12 మందికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారికి విజయవాడలోని అమరావతి హాస్పటల్లో ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. గోళ్ల సాంబశివరావు, సోదరుల సహకారంతో శిబిరం నిర్వహించగా, ఉరిమి రమేష్, దింటకుర్తి జ్యోతి, వరదా రాజశేఖర్, వరదా హరిగోపాల్, నంబూరి కుసుమకుమారిలు పర్యవేక్షించి సహకారం అందించారు.

## రంగస్థల కళాకారులకు సన్మానం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ పార్కులో ఎన్టీఆర్కళాపరిషత్ అధ్యక్షుడు బోలెం రామారావు ఆధ్వర్యంలో 20 మంది రంగస్థల కళాకారులను సన్మానించారు. దుశ్శాలువాలతో కళాకారులను సన్మానించి ఐదుగురు వృద్ధ కళాకారులకు నూతన వస్త్రాలను అందించారు. టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధి, కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు ముమ్మనేని నాని, కళాపరిషత్ ప్రతినిధులు బోలెం నాగమణి, దాసి7 సీతారామ రాజు, ఉప్పల సాంబశివరావు, పేర్ని మధు, ఎర్రబ్బాయ్, ధ్యానమండలి శ్రీనివాస్ గురూజీ, ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. పేదలకు వస్త్రాలు బహూకరణ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వార్డు సభ్యుడు షేక్ సిలార్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానం జరిగింది. టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆయన చేతులమీదుగా వృద్ధులు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ నేతలు, అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో కె బాలకృష్ణ

**జగ్గయ్యపేట :జనవరి 18 మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంగుల మండపంలో కొలువై ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లిని  నందిగామ ఆర్డీవో బాలకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి దర్శనాలు, ప్రసాదాల పంపిణీ, రంగుల మహోత్సవ వివరాలు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి తిరుగు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి  కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖల సమన్వయంతో రంగుల మహోత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా  చూడాలని కమిటీ సభ్యుల కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, కృష్ణమోహన్, మండల తాసిల్దార్ మనోహర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి




**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** ఉపాధిని దెబ్బకొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించాలని ఈ నెల 18 నుండి 21 వరకు నిర్వహించే ఇంటింటి ప్రచారం లో ప్రజలంతా బాగస్వామ్యం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అన్నారు. సిపిఎం గన్నవరం మండల పార్టీ ఆద్వర్యం లో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటాం అనే ప్రచార పోస్టర్ ను ఆదివారం స్థానిక చింతపల్లి పాపారావు భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టం పీక నొక్కి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల మీద భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన విబిజి రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఈ నెల 18 నుండి 22 వరకు నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామీణ పేదలతో పాటు దేశాభివృద్ధిని కోరుకునే వారంతా పాల్గోనాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భూమి పంచడాన్ని వ్యతిరేకించిన నేరానికి రైతు సంఘం నాయకులు అప్పలరాజు పై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపారని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును ఎత్తి చూపుతూ మాట్లాడే కనీస హక్కును కూడా హరించి వేస్తుంది అని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా తక్షణమే అప్పలరాజు ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఓటు ఎవరు వేయాలి ఎవరు వేయకూడదు అనేది ప్రభుత్వమే నిర్ణయం చేసే దుర్మార్గపు సంస్కృతి ప్రారంభం అయ్యింది అని దానిలో బాగమే ఓట్లు తొలగించడం అని అన్నారు. గత ఎన్నికల్లో వేటు వేస్తేనే ఓటు ఉంటుంది అని లేదంటే పూర్వీకులు ఎవరు ఎక్కడ నుండి వచ్చారు అనే సమాచారం అందిస్తేనే ఓటు హక్కు ఉంటుంది అనే విదంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని దీనిని ప్రజాస్వామ్య వాదులు అందరు ఖండించాలి అని అన్నారు. ఇది ఓటు రక్షణ కైనా, ఉపాధి చట్టం పరిరక్షణ కైనా ప్రజా పోరాట మే మార్గమని అందుకే సిపిఎం గా ఉపాధి చట్టం పరిరక్షణ కు ఈ నెల 18 నుండి 22 వరకు నిర్వహించే ప్రచార కార్యక్రమం లో గ్రామీణ పేదలకు అండగా ప్రతి ఒక్కరు కలిసి రావాలి అని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, కైలే ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు, మిరప నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవనిగడ్డ రూరల్‌లో విద్యుత్ అంతరాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ రూరల్ మండలంలోని నాగాయలంక రూట్ లోని కొన్ని గ్రామాలలో సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఉయ్యూరు డివిజన్ ఏ ఈ భీమ సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో సోమవారం అవనిగడ్డ మండలం నాగాయలంక రోడ్‌లో గల కొత్త సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ తుంగలవారిపాలెం ఫీడర్ యొక్క విద్యుత్ లైన్లపై వాలిన చెట్ల కొమ్మలను ట్రిమ్ చేయడం కొరకు గృహ అవసరాలకు, వ్యవసాయ సర్వీస్లకు కొత్త సబ్ స్టేషన్, మండల పరిధిలోని గుడివాకవారిపాలెం, తుంగలవారిపాలెం, వేకనూరు గ్రామములకు పూర్తిగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరింగలని కోరారు.

## విద్యుత్ సరఫరా తాత్కాలికంగా అంతరాయం

**నాగాయలంక జనవరి 18 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు గమనిక సోమవారం మంత్లీ షెడ్యూల్ మెయింటినెన్స్‌లో భాగంగా ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు 11 కెవి లైన్ పై వాలి ఉన్న చెట్టు కొమ్మలను టీమ్ చేయు కారణంగా ఈ క్రింది గ్రామాలకు సప్లై నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ తెలియపరిచినారు. విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయు గ్రామాలు ఒక్కపట్ల వారి పాలెం మర్రిపాలెం నంగేగడ్డ రేమాల వారి పాలెం పేర్లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించవలసిందిగా  తెలియజేసి ఉన్నారు.

## నాగాయలంకలో స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభ



**నాగాయలంక, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ విశ్వ విఖ్యాత అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ జయంతి వర్ధంతి కార్యక్రమం నాగాయలంక గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అత్యంత వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగాయలంక మెయిన్ సెంటర్లో గల స్వర్గీయ నందమూరి తారకరామారావు, అంబటి బ్రాహ్మణయ్య వెంకట్రామయ్య విగ్రహాలకు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నాగాయలంక మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ మండవ. బాలవర్ధినరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ అంకాలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల గోపాలరావు తలశిల.వెంకటేశ్వరరావు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ శివరామకృష్ణ తాడేపల్లి పాపారావు నాగార్జున తలశిల రామకృష్ణ తల శిల శ్రీనివాసరావు ఎంపీటీసీ సభ్యులు లంకే శ్రీనివాసప్రసాద్ మెండు లక్ష్మణరావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లకనం.నాగాంజనేయులు, నాయుడు తాతారావు స్వర్ణలత సబ్బినేని మహేష్ సబ్బినేని శ్రీనివాసరావు ఉప్పల బుజ్జి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాట్రగడ్డ చైతన్య కాట్రగడ్డ కార్తిక్ సుఖవాసి యుగేందర్ తలశిల రాఘవరావు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు అనంతరం నాగాయలంక మంచినీటి చెరువు వద్ద గల కోదండ రామాలయం సమీపంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కనపర్తి శ్రీనివాసరావు యువకుల కేరింతలతో బాణసంచా వెలుగులతో అత్యంత వైభోగమేతముగా పూలమాల అలంకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## కోడూరు చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గొల్లపాలెం సెంటర్ వద్ద జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భాస్కర్ రావు (50) చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి అయినా కన్నుమూశారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కందుల వెంకట చందును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతునికి  భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు ఎస్ ఐ చాణిక్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

**ఎమ్మెల్యే కుమార్ రాజా**





**పామర్రు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ముందుకు రావడం అభినందనీయమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో ఆదివారం విజయవాడ వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలైన వారికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. విజయవాడలోని ఈ హాస్పిటల్ యాజమాన్యం గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ యాజమాన్యానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగపర చుకుని వివిధ రకాలైన వ్యాధులకు సంబంధించి నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, కొసరాజు రాంబాబు, మాజీ సర్పంచ్ స్వప్న తదితరులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ హరిహరసుత అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.1,00,611 విరాళం

**హనుమాన్ జంక్షన్, జనవరి 18, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి భక్తి భావంతో ఉదార విరాళం అందింది. ఆలయ కమిటీ చైర్మన్ గుడపాటి రత్నశేఖర్ అల్లుడు, రాజోలు మండలం శివకోటి గ్రామానికి చెందిన కసుకుర్తి భాస్కర్ సందీప్ కుమార్‌సింధు దంపతులు దేవస్థానం నిర్మాణార్థం రూ.1,00,611ల (ఒక లక్షా ఆరు వందల పదకొండు రూపాయలు) విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, వారి కుటుంబాలను శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా కాపాడుతూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములై సహకారం అందించిన భాస్కర్ సందీప్ కుమార్‌సింధు దంపతులకు ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సహకారం, సేవా దృక్పథంతో ఆలయ నిర్మాణం శీఘ్రగతిన సాగుతుందని కమిటీ పేర్కొంది.

## దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

**దివ్యాంగుల అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు**



**జగ్గయ్యపేట జనవరి 18 మేజర్ న్యూస్ :** వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో అర్హత కలిగిన దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేసి అవకాశం కల్పించాలని జగ్గయ్యపేట నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరావు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య ను కలిసి కోరారు. ఆదివారం ఆయన మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య దంపతులను జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మార్కెట్ చైర్మన్ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగ్యులందరి తరఫున హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు అలాగే మార్కెట్ యార్డ్ తాత్కాలిక ఉద్యోగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్ అమలు చెయ్యాలి అని దివ్యాంగులలో చదువుకున్న వారికి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధి లో సహకరించాలని నియోజకవర్గం అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు చైర్మన్ మల్లెల సీతమ్మకి వినతి పత్రం అందించారు. అనంతరం చైర్మన్ మల్లన్న సీతమ్మ కూడా సానుకూలంగా స్పందించారు. విద్యా అర్హత కలిగిన దివ్యాంగులకు తప్పకుండా ఏ చిన్న అవకాశం వచ్చినా ముందుగా దివ్యాంగులకు అవకాశం కల్పిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో మంద రవి, దామెర్ల పూర్ణచందర రావు, బట్టు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసిన బొమ్మారెడ్డి ఆదర్శప్రాయుడు





**పామర్రు మేజర్ న్యూస్ :** గ్రామ సర్పంచిగా ప్రజల అవసరాలు తీర్చడమే ధ్యేయంగా పనిచేసిన బొమ్మారెడ్డి సీతారెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆదివారం పామర్రు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సీతారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ బొమ్మారెడ్డి చేసిన సేవలు నేటికీ గ్రామ ప్రజల మనసులలో నిలిచి ఉన్నాయన్నారు. అందుకే ఆయన విగ్రహ ఏర్పాటుకు గ్రామస్తులంతా ఏకతాటి పైకి వచ్చి శ్రీకారం చుట్టడం ముదావహమన్నారు. పామర్రు గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆయన చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు. అటువంటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలంతా ముందుకు రావడం ఎంతో అభినందించ దగ్గర విషయమన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేసి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బొమ్మారెడ్డి సీతారెడ్డి సతీమణి, మాజీ సర్పంచ్ కమల కుమారి, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాసు(చినబాబు), గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, వల్లూరుపల్లి చక్రవర్తి, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు లతోపాటు పెద్ద సంఖ్యలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు చిన్నం ఆదినారాయణమూర్తి, కళ్ళేపల్లి నాంచారయ్య, పరసా సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వరరావు (ఆర్ వి), లాజరస్ తదితరులు బొమ్మారెడ్డి సీతారెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆయన ప్రజల కోసం చేసిన సేవలను, పోరాటాలను సభాముఖంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు.

## ఘంటసాల ఎస్ఐగా వేమన చందన బాధ్యతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల సబ్ ఇన్స్పెక్టర్గా వేమన చందన బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ అందరికీ సమానమైన న్యాయం జరిగేలా, స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. మండలంలో పేకాట, చిత్తులాటలు, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని, లా అండ్ ఆర్డర్ కు ఎటువంటి విఘాతం కలగకుండా చూస్తానని మండల ప్రజలకు ఆమె తెలిపారు. మండలంలో పలు రాజకీయ నాయకులు అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం...

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జనవరి 19వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదే విధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.inవెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎస్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999